# వింత చుక్క

శ్రీ వడ్డాది పాపయ్య

★

రోజురోజుకు ముందుకువస్తున్నామనుకుని పొంగిపోయే మానవసంఘం దృష్టిలో పలుకులో, అతడు, కాదు, వాడు ఒక పనికిమాలినజీవి, పిచ్చివాడు, లోకానికి కీడుచెయ్యని యేకాకి, విరోధి, మాలకాకి

శాశించి లొంగదీసి బానిసరకం యిచ్చే లోకం తేనెపూత కత్తి పోకడలు సరిపడ వతనికి, దానిమెప్పుకోసం ఆత్మని వంచడు వంచలేడు ఉన్నలోకంలో దొరకని శాంతి సుధ చెప్పుకోలేని ఆనందమూ, యిచ్చే మరోప్రపంచం ఆతనుకోరేది

ఓనాడు కుటుంబంతో ఆకలికిమాడి లోకమిచ్చే సుఖాన్ని తెలిసినవాడే దుఃఖం లాగునే, అయితే ఏనాటనుంచో ఆ సుఖ దుఃఖాలు, ఆకలి కుటుంబంతో కూడా కాలంలోకలిసి మాయంకాగా మరచి జీవితం మీదే నిర్లక్ష్యంతోవున్న వానికీలోకంగొడవే పట్టదు

కళలుమాత్రం విడిచిపోలేదు. కట్లువలె ఇంకా మిగిలింది కోరికల్లేని మనసూ, అసూయ, జంకూలేని నిర్లక్ష్యతాను

చిన్నపూరిల్లూ, చుట్టూచెట్లూ, తాను పెంచిన తీవలూ, పూలమొక్కలూ, అతని నివాసం.

ఊళ్ళో దెబ్బలుతినేకుక్కలూ రెండా బోతులు, పచ్చికమేసుకుపోయే ఆవులూ దూడలూ, పెయ్యలూ, యింకా కొన్ని అనాథ జీవాలు, చెట్లమీది రకరకాల పిట్టలూ అడుక్కునేవాళ్ళు బీదకూలాళ్ళు ఒకపిచ్చాడు అతనిఆప్తులు మిత్రులూను చెప్పుకోదగ్గవారు లేకపోయినా అతనిఉనికి వాళ్ళకి మంచి ఆశ్రయం. ఆదరిస్తాడు లాలించి ఆతిధ్య మిచ్చి సేవచేస్తాడు

తనలో యేదో అమృతంపూరితే తన ఆప్తులమధ్య పక్షుల కిలకిలలకు వన్నెగా హాయిగాపాడీ గోడలపై చిత్రచిత్రాల బొమ్మలేవో గీస్తూ,—ఆబోతుల గంగడోళ్ళు దువ్వుతూ ఆబెయ్యలతో ఆడుకుంటూ బీదాళ్ళకుంకలకి కమ్మని మాటలు చెప్పుతూ నవ్వించుతుంటాడు

ఇదంతా అక్కడ నాగరితకూ సభ్యతకూ మసిమచ్చగావుంది దారికి అడ్డంకి అల్లరిగా వుందని పురపాలకసంఘం దమ్మిడీ చెల్లించని అతనిజాగాను కలుపుకొంటారని తెలిసినా తన్నుపొమ్మంటున్నా ఆగొడవ పట్టలేదతనికి

చుక్కలూ చంద్రుడూ జోకొడితే తాను లేనట్టే కళ్ళుమూస్తాడు సింధూరపు రంగు తూర్పుదెసనుచూసి మురిసిపోయి గొంతెత్తి పాడుకుంటాడు.

———

ప్రళయోద్రేకంతో ఆ ప్రాంతం కనివిని యెరుగని గాలివాన రేగింది, భూమ్మిని యెత్తులన్నీ ఊడ్చివేస్తూ ప్రకృతిని రూపు మాపేటట్టు ప్రాణం దక్కించుకొందికి ప్రతి జీవి కిరకిరలాడుతున్నది

———

ఆతనికా పెనుగాలి భయపెట్టలేక పోయింది. పోటిచేస్తూన్నట్టి కూలిపోయిన యింటికప్పుమీద నిల్చుని ఆ భీభత్సంలో యేం సౌందర్యం కనిపెట్టాడో అదే మానందమో ప్రేక్షకుడిలాగు ఒంటరిగా, ఊగిపోతూ హోరుపెడుతూన్న గాలిలో కలిసిపోయేటట్టు పాడుతూన్నాడు. జంఝూటి కాబోలు

పాపం గాలిలో నీటిలో తేలిపోతూన్న ఆప్తమిత్రుల్ని చూస్తున్నాడు. గాలిలో పరిగెత్తేవెన్నో రాసుకుపోతున్నవి తను పెంచిన మొక్కలూ, పక్షులూ, పళ్ళచెట్లూ చెల్లాచెదరై కనుపించనే లేదు అంత రాళము నిటితోనిండి గాలితో భయంకరంగా గర్జిస్తున్నది పరిహసిస్తూన్నట్లు

———

అదో పెద్ద సుడిగాలికెరటం.

యెంతగట్టిగా కట్టుకున్నాడో యింత వరకు యెలా నిలిచిందోగాని ఆసుడికి యింటి పూరికప్పు రివ్వున గిరగిరా తిరుగుతూ అమాంతంగా యెగిసింది అతనితోకూడా. యింకా యెన్నింటినో క్రిందనుఊడ్చి పైకి పోయిందా పెనుగాలి సుడి.

ఆసుడి అంతరిక్షానికి తీసుకుపోయింది అక్కడనుంచి యింకా చూస్తూనేవున్నా డతను క్రింద జరుగుతూన్న విచిత్రక్రీడను, చుట్టూ నీలిపట్టీలాంటి సముద్రమునూ ఆకసం అంబూను

ఇంకా పైకి తూలిపోయాడు అక్కడ చీకటికాదు వెలుగూ లేదు. గాలి నీరు ఏమీ

లేదు. తానేలావున్నాడో స్పర్శలేదు చూపు లేదు అలా బయల్లో లీనమైపోయాడు

అదేకాబోలు అతడుకోరే ప్రపంచమూ స్వర్గమూను యేమైందో ఆతని దివ్యవిమానం ఆ యింటికప్పు. గాలికే తెలియాలి.

ఆ సుడిగాలితో అంతమైంది గాలివాన నేలను నీటితోముంచి పెద్దలోతులుచేస్తూ

మరునాడు ఫెళ్లుమనే ఎండతెరా ఆవూరు విషాదాంత నాటకాన్ని ప్రదర్శించింది ఆవాళ చీకటికిముందుగా నడి ఆకాశంలో ఒక వింతచుక్క కాలుతున్న బంగారపు కాంతితో దూరింది

బ్రతికి బయటబడ్డవారు ఆశ్చర్యంతో మెడలు విరుచుకుని ఒకటే చూపు చూస్తున్నారాచుక్కని

మరో విపరీతం యేదో సంభ విస్తుందన్నారు కొందరు రాకాసి చుక్కనుకున్నారు గాలివాన బితుకుతో

గాలివానలో మేడక్రిందచచ్చిన ఛేర్మను స్మారకంగా గంటస్థంభాన్ని నూత్నశిల్పంతో నిర్మించడానికి నిశ్చయించి శంఖుస్థాపన జరి. కొందరు పెద్దలు ఆవూర్లో అదే రోజుస,

ఆచుక్క రోజురోజుకి దూరమై అదృశ్య మైంది జనమూ దాన్ని ఆలానే మరిచారు. ఆకలిబ్రతుకుతెరువుల రాపిడిలో యింకెన్ని టినో మరచినట్టే

## రాజా! ఓ రాజా!

రాజా! ఓరాజా! వి
రాజితమణి మయ
ప్రా, సో

బోడాలతో
మెలగడమంతా
నీవేనా ?
మలమల మాడే
మాకేమైనా
పాలుందా ?
పీలుందా ?
* * *
యౌవన శోభిత
యువతుల నడుమను
నీ
వాడే ఆటల్లో
పాడే పాటల్లో
అనాధులగు మా
అందరికి తగు
పాలుందా ?
వీలుందా ?
* * *
నీ కొలకును
నీ బంధువులకునూ

యిక
పండే పంటల్లో
వండే వంటల్లో
మండుటెండలో
తిండికి తిరిగే
మమ్ము బోలుభువి
మానవులకు యిక
పాలుందా?
వీలుందా ?
* * *
మహా వాహినై
మాలో నుండే
కళపెళ లాడే
కవోష్ణ రక్తం
శరవేగంతో
జురజురమంటూ
మట్టుకువస్తే
కొట్టుకుపోతే
సకల సంపదలు
సర్వ సౌఖ్యములు
పట్టుకుపోతావా?
చుట్టుకుపోతావా ?
రాజా! ఓ రాజా!

—"సజగ్నాథ్"

తుపానుకు యేడ్పడ్డ పెద్దపల్లము నిండుగా నీటితో కొన్నాళ్ళకు అది చిన్న చెరువైంది, జలాధారంగా చుట్టూ దీనుల గుడిశలు కొన్ని యేర్పడ్డవి. ఆచోట ముందే ముండేదో యెవరికీతెలీదు

అందులోనీరు చాలకమ్మగా, తీయగా వుంటుందట తోవనుబోయేవారు ఆనీళ్ళతో సేదదీర్చుకోకుంటాపోరు.

మరిన్ని నడిరేయిని నీళ్ళమధ్య చల్లని వెలుగుచుక్కొకటి చిత్రంగా నింగినుండి ప్రతిఫలించుతూంటాదని అక్కడున్న వాళ్ళు చెప్పుతారు

ఆ వింతచుక్కను చూస్తారా ?

ఆ అల్లాంటి చుక్కలెన్నో అంటా రేమో

ఔను అట్టి పేర్లేని చుక్కలింకెన్ని వున్నవో అనంతాకాశంలో యెవరికి తెలుసును

Source: A.P. Press Academy Website

**Disclaimer:** This topic/article/write-up has been posted here to increase the availability of some rare, forgotten and precious material for appreciation by a wider audience and with no intention what so ever of copy right violation.

Request for removal of any copyrighted material, by the owner, will be promptly complied with.

Maganti Vamsi Mohan
http://www.maganti.org/